***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 25 ఏప్రిల్, 2022.**

## సిపిఎస్ రద్దు కోరిన ఉపాధ్యాయులపై నిర్బంధానికి వామపక్షాల ఖండన

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ చేపట్టిన ఛలోవిజయవాడ కార్యక్రమంపై నిర్బంధం ప్రయోగించి రాష్ట్ర నాయకులు, ఆఫీస్ బేరర్స్‌తో సహా 80 మందిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టు చేసినవారిని తక్షణం బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి గారు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ నిరసన తెలియజేయడానికి ఉపాధ్యాయులు పోరుగర్జన కార్యక్రమాన్ని చేపట్టారు. దాని ముగింపులో భాగంగా విజయవాడలో ర్యాలీ చేయడానికి పిలుపునిచ్చారు. ఈ ర్యాలీని అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. జిల్లాల్లో ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేసి, టీచర్ల ఇళ్ళ దగ్గర పోలీసు పహారాలు ఏర్పాటు చేశారు. నాయకులను కౌన్సిలింగ్ పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిచి నిర్బంధించారు. నోటీసులిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం వద్ద పోలీసులు బ్యారికేడ్లు పెట్టి ఎవరినీ రానీయకుండా ఆపివేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఇనుప కంచెలు వేసి ఉంచారు. ఉపాధ్యాయులను భయభ్రాంతులను చేసి ఉద్యమాన్ని దెబ్బతీయడానికి శాయశక్తులా ప్రయత్నించారు. ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టుకోకపోగా అడిగిన ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేయడం గర్హనీయం. ఇప్పటికైనా మాట నిలుపుకుని సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అరెస్టు అయిన వారిని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి పరామర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. మే 20 వరకు సెలవులు రద్దు చేయడం చట్టవిరుద్ధం. తక్షణం ఉపాధ్యాయుల హక్కుల్ని పునరుద్ధరించాలి. ఈ నిర్బంధాన్ని ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| **(వి.శ్రీనివాసరావు)** | **(కె.రామకృష్ణ)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ(యం) | సిపిఐ | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(జాస్తి కిషోర్‌బాబు)** | **(కాటం నాగభూషణం)** | **(యన్.మూర్తి)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** | **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |